




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
మార్చి 4, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# ముఖగుర్తింపు తప్పనిసరి

ప్రభుత్వ పథకాల అమలులో సాంకేతికతకు ప్రాధాన్యం

ఆసరా నుంచి 3 లక్షల అనర్హుల తొలగింపు వెల్లడించిన సీఎం

నెలలో 10 రోజులు క్షేత్ర పర్యటనలపై కలెక్టర్లకు ఆదేశం

అక్రమ ఇసుక, మైనింగ్‌పై కలెక్టర్, ఎస్పీ సస్పెన్షన్ హెచ్చరిక

99 రోజుల కార్యాచరణకు కఠిన పర్యవేక్షణ

పాఠశాలలు, ఆస్పత్రుల నిర్వహణపై జీరో టాలరెన్స్



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పథకం అర్హులకే చేరేలా ముఖ గుర్తింపు సాంకేతికతను తప్పనిసరిగా వినియోగించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సాంకేతికత సద్వినియోగం ద్వారా లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్ పథకంలో ఇప్పటికే ఫేషియల్ రికగ్నిషన్ అమలు చేసి 3 లక్షల అనర్హులను తొలగించినట్లు వెల్లడించారు. అర్హులకు న్యాయం, అనర్హులకు నిరోధం అనే లక్ష్యంతో ముందుకు సాగాలని అధికారులకు

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ ఖజానా స్థితిగతులు ప్రజలకు వెల్లడించాలి: కిషన్‌రెడ్డి

**ఖాళీ ఖజానా అంటూనే గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్లు ఎలా? అంటూ ప్రశ్న**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల వల్లే అప్పుల భారం పెరిగిందని విమర్శ**

**వడ్డీల చెల్లింపులు, జీతాలకే రుణాలపై ఆధారపడుతోందని ఆక్షేపణ**

**బడ్జెట్ సమావేశాలకుముందే నివేదిక ఇవ్వాలని లేఖ**

న్యూఢిల్లీ, మార్చి 3 : తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం లేఖ రాశారు. రాష్ట్ర ఖజానా స్థితిగతులపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. మార్చి 16న ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలకు ముందుగానే పూర్తి స్థాయి ఆర్థిక నివేదికను ప్రజల ముందుంచాలని

(మిగతా 2వ పేజీలో)

## 5న వాదనలు ముగించండి


**'కాళేశ్వరం' కమిషన్‌పై పిటిషన్లలో హైకోర్టు స్పష్టీకరణ**

**ప్రభుత్వంపిటిషనర్లకు సమయపట్టిక ఖరారు**

**పిటిషనర్లపై చర్యలొద్దని మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపు**

**ప్రజాప్రయోజనాల కోసమే కమిషన్ ఏర్పాటు: ఏజీ వాదనలు**

**నివేదిక పత్రాధారాలపైనే ఆధారమని స్పష్టం**



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లలో గురువారం (5న) వాదనలు ముగించాలని హైకోర్టు ఆదేశించింది. రోజుల తరబడి వాదనలు సాగించడం సరికాదని పేర్కొంటూ, క్లుప్తంగా తమ వాదనలు సమర్పించాలని ఇరుపక్షాల న్యాయవాదులకు సూచించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం మంగళవారం ఈ కేసును మరోసారి విచారించింది. మధ్యాహ్నం 12.30 నుంచి 2.45 గంటల వరకు ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించాలని, అనంతరం పిటిషనర్ల తరఫున న్యాయవాదులు తమ వాదనలు పూర్తి చేయాలని కోర్టు స్పష్టం చేసింది. అప్పటివరకు పిటిషనర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన కమిషన్ నివేదికపై

(మిగతా 2వ పేజీలో)



## నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం కోరుతున్నారు: మహేశ్‌గౌడ్

కార్పొరేట్లకే బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశం ఇచ్చిందన్న మహేశ్ గౌడ్

తెలంగాణ కోసం పోరాడిన వారిని విస్మరించిందని విమర్శ

లొంగిపోయిన మావోలు కాంగ్రెస్‌లోకి వస్తే ఆహ్వానిస్తామని వ్యాఖ్య



## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అరెస్టు.. చేతికి స్వల్ప గాయం!

నార్సింగిలోని ఒక వెంచర్ వద్ద ఆందోళన చేపట్టిన కవిత

హైడ్రా వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని హెచ్చరిక

కవితతోపాటు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## ముగిసిన అరుదైన చంద్రగ్రహణం... తిరిగి తెరుచుకున్న శ్రీవారి ఆలయం

ఆకాశంలో కనువిందు చేసిన సంపూర్ణ చంద్రగ్రహణం

రక్త వర్ణంలో దర్శనమిచ్చిన చందమామ

భారత్‌లో చంద్రోదయం తర్వాత కనిపించిన గ్రహణం

గ్రహణం సందర్భంగా పలు ఆలయాల మూసివేత



## ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటీ సిఎం

అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్

2లో

## రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

బీహార్ నుంచి ఎంపిక చేసిన బిజెపి

మొత్తం 9మంది అభ్యర్థలను ప్రకటించిన పార్టీ

## తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి



ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం

ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

2లో

## రాజ్యసభ రేసులో నలుగురు బిసి నేతలు

ఆ ఇద్దరు ఎవ్వరో నేడు తెలుస్తుంది: పిసిసి చీఫ్



# అన్నదానం చేయడం వల్ల కలిగే తృప్తి వేరే దేనితోనూ రాదు - కపిల్ కుమార్ అగర్వాల్

**కృష్ణ గోపాల్ సేవా సమితి**
**అన్నదానాన్ని మహా యజ్ఞంలో నిర్వహిస్తుంది**







### కృష్ణ గోపాల్ సేవా సమితి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

### 250 మంది అనాధల పిల్లలకు అల్పాహారం అందజేత

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి
కృష్ణ గోపాల్ సేవా సమితి నిత్య అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించింది, దీనిలో దాదాపు 250 మంది అనాథ పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. సమితి సభ్యులమైన మేము, పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టడం ద్వారా మేము పొందే ఆనందాన్ని వర్ణించలేము. సేవా అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, సభ్యులు సిద్ధార్థ్ పాల్చం, పాకా సతీష్ యాదవ్, సునీల్ దారాడే, సురేష్ ధవాలే మరియు స్నేహితుల సహాయంతో, ఈ కార్యక్రమం విజయవంతం అయింది.



epaper.vaarthamirror.com
03 Mar 2026

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : మౌనియా –అభిషేక్ దంపతుల యానివర్సరీ పురస్కరించుకొని మరియు హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని అనాధ విద్యార్థులకు కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. మౌనియా– అభిషేక్ పెళ్లిరోజు పరిష్కరించుకొని విద్యార్థులు కేక్ కట్ చేసి పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు అనాధ విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సెలబ్రేషన్

**పర్యావరణాన్ని కాపాడుతూ**
**ప్రకృతి ఒడిలో హోలీ సంబరాలు**
**రసాయన రంగులకు స్వస్తి పలకాలని**
**ప్రజలకు వినతి - కపిల్ కుమార్ అగర్వాల్**





ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఎల్ బి నగర్ ప్రాంతంలో హోలీ పండుగ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ నేతృత్వంలో పర్యావరణాన్ని కాపాడుతూ ప్రకృతి ఒడిలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుతూ హోలీ పండుగలు జరుపుకోవాలని తెలిపారు. హానికరమైన రసాయన రంగులతో హోలీ పండుగను జరపవద్దని పలువురికి తెలిపారు. సహజ సిద్ధమైన ప్రకృతికి హాని చేయని రంగులను ఆర్గానిక్ పొడి రంగులతో ఆడుకోవడం మంచిదని తెలిపారు. ఈ హోలీ సెలబ్రేషన్ లో కృష్ణ గోపాల్ సేవా సంస్థ సభ్యులు ప్రజలను చైతన్య పరుస్తూ హోలీ సెలబ్రేషన్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సంస్థ అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, జాయింట్ సెక్రెటరీ సచిన్ అగర్వాల్, ఈసీ మెంబర్ ఆనంద్, మనోజ్ గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్ ,కమిటీ సభ్యులు సిద్ధార్థ పాల్చం, పాకా సతీష్ యాదవ్, సునీల్ ధారాడే, సురేష్ మిత్రులు తదితరులు హోలీ సెలబ్రేషన్ లో పాల్గొన్నారు

# ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

అమరావతి,మార్చి 3 :రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎపి ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవంను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని చెప్పారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ – వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ – వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బంధీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు.

# విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనాపరమైన సంస్కరణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశర చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుంది. అయిదు దశల్లో 99 రోజుల పాటు జరిగే కార్యక్రమానికి నోడల్ శాఖ గా వ్యవహరిస్తున్న ప్రణాళిక శాఖ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో , మే 2న నియోజకవర్గ స్థాయి , మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని ఆ శాఖ వెల్లడించింది.

## రాజ్యసభకు బిజెపి అధ్యక్షుడు

భారతీయ జనాతా పార్టీ 9 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం నాడు ప్రకటించింది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పోటీ చేయనున్నారు. బిహార్ నుంచి నితిన్ నబీన్, శివేష్ కుమార్,–అస్సాం నుంచి తారేష్ గోవాలా, జోగెన్ మోహన్,–ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ,–హర్యానా నుంచి సంజయ్ భాటియా,ఒడిశా నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్‌మోహన్ సామల్, సుజీత్ కుమార్,–పశ్చిమబెంగాల్ నుంచి రాహుల్ సిన్హాలను ఎంపిక చేసింది. సంజయ్ భాటియా 2019 నుంచి 2024 వరకూ కర్నాల్ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆనయ కర్నాల్ నుంచి రికార్డు స్థాయిలో 6,56,142 ఓట్ల అధిక్యంతో గెలిచారు. జోగెన్ మోహన్ ప్రస్తుతం హిమంత బిశ్వా శర్మ ప్రభుత్వంలో రవాణా, హిల్ ఏరియాస్ డవలప్‌మెంట్, కో–ఆపరేషన్ తదితర శాఖలు నిర్వహిస్తున్నారు.

## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు.

## మూసీ ఒడ్డున భారీ అక్రమ నిర్మాణం

మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ నార్సింగి పరిధిలోని మూసీ నదిని ఆక్రమించి శ్రీ ఆదిత్య లగ్జరీ అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్నారని కవిత ఆరోపించారు. నది పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ వెంచర్ సాగుతోందని ఆమె మండిపడ్డారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ ప్రాజెక్టుపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో సామాన్యుల ఇళ్లను తొలగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ భారీ వెంచర్‌ను ఎందుకు చూడటంలేదని ఆమె నిలదీశారు. పేదల గూడు చెడగొట్టే హైడ్రా అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, కేవలం పేదలపైనే ప్రతాపం చూపడం సరికాదని కవిత హితవు పలికారు. రియల్ ఎస్టేట్ మాఫియా అండతోనే ఇలాంటి భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. సామాన్యుల పక్షాన నిలబడి తమ పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కవిత స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## ప్రతిభకు పట్టం కడుతున్న ఎమ్మెల్యే బండారి

కాప్రా, వార్త మిర్రర్, మార్చ్ 3:

ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఫీజులు చెల్లిస్తూ విద్యార్థులను ఆదరించడం అభినందనీయమని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కొనియాడారు. దశాబ్ద కాలంగా బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి విద్య పై ఆసక్తి ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ఒక్కొక్క విద్యార్థికి సుమారు 80 వేల రూపాయల వరకు ఎంబీబీఎస్ పూర్తి అయ్యేంతవరకు ఫీజులు చెల్లించడం గొప్ప విషయం అన్నారు . మంగళవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో ఉన్నత చదువుల కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు అందజేశారు. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ డబల్ బెడ్ రూమ్ డిగ్నిటీ కాలనీ లో నివాసముంటూ, సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ లో చదువుతున్న స్వప్నకు కూడా చెక్కు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, జేరిపోతుల ప్రభుదాస్,డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, వేమూరి మహేష్ గౌడ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ లో ప్రెస్ జే.ఏ.సి ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 3

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మంగళవారం హోలీ వేడుకలను రాయికల్ ప్రెస్ క్లబ్ జె ఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులతో కలిసి రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా రాయికల్ పురపాలక చైర్మన్ కట్కం రవీందర్ మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రజలు సంతోషంగా, శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. పట్టణంలోని యువత, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. సంగీతం, నృత్యాలతో కార్యక్రమం సందడిగా సాగింది..ఇట్టి సందర్భంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం కలివచ్చే పలువురు సహకారం అభినందనీయం అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడ కుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగనీ శ్యామ్ సుందర్, యచమనేని కిరణ్ రావు, మాజీ అధ్యక్షులు వాసరి రవి, మాజీ కోశాధికారి మచ్చ శేఖర్, సాంస్కృతిక కార్యదర్శి ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, సభ్యులు గుర్రాల వేణు, బొంగిని శ్రీనివాస్, నాగమల్ల శ్రీకర్, వాసం లింబద్రి, అను పురం లింబద్రి, కళ్లెం శ్రీనివాస్, గంగాధరి సురేష్, తిగుళ్ళ గోపి, మాణిక్యం గంగాధర్, నరేష్, ఇమ్మడి విజయ్, గంట్యల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 3

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వినయ్ కుమార్ వాళ్ల నానమ్మ మరణించారు. వారి కుటుంబాన్ని, అలాగే దోసరపు జనార్ధన్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ మెంబర్ అనుమల్ల రాజ్ కుమార్, 13వ వార్డ్ మెంబర్ అత్తినేని వనిత, ఎంబారి రమేష్, అత్తినేని గంగారెడ్డి, మోర శివ, వినోద్, పోతు శ్రీను, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## వాకింగ్ వారియర్స్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు

చౌటుప్పల్ మార్చ్ 3 ( వార్త మిర్రర్ )చౌటుప్పల్ మండల కేంద్రంలో వాకింగ్ వారియర్స్ ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో కామ దహనాన్ని నిర్వహించడంతో ... వాకింగ్ వారియర్స్ టీం మంగళవారం చిన్న పెద్ద తేడా లేకుండా కుల మత తారతమ్యం లేకుండా కలసి కట్టుగా హోలీ పండగ వేడుకలను జరుపుకున్నారు.. కెమికల్ రంగులు వాడ వద్దని, పౌడర్ రంగులనే వాడి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని, ప్రశాంతంగా హోలీ పండగ వేడుకలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు సూచించారు. హోలీ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా వెంకులోనిగుట్ట హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షణ









కీసర, వార్త మిర్రర్, మార్చ్ 3 : ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధి రాంపల్లి దాయర లోని వెంకులోని గుట్టలో వెలసిన హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ, పల్లకి సేవ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజున జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. మంగళవారం పౌర్ణమి శుభ తిథి హోలీ పర్వదినాన సాక్షాత్తు లక్ష్మీ అమ్మవారి జయంతి యోగం రోజున ఉదయం ఐదు గంటలకు గిరి ప్రదక్షణ ప్రారంభమైంది. వేదోత్తములు ఆదిత్య శర్మ, శ్రీనివాస్ శర్మ మార్గదర్శనం లో స్వామి వారి విశేష పూజలు, అనంతరం పల్లకి సేవతో గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. గిరిప్రదక్షిణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, శ్రీ సాయి ధామం దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రామానంద ప్రభూజీ స్వామి వారు హాజరై గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. గిరి ప్రదక్షణలో అశేష భక్తజనం తమ ఆటపాటలతో, భజనలతో, భక్తి గీతాలతో స్వామి వారి గోవింద నామాల స్మరణతో వెంకులోనిగుట్ట గిరులు మార్మోగాయి. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన వెంకులోని గుట్టలో వెలసిన శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయ జీర్ణోద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులను ప్రముఖులు ప్రశంసించారు. గిరి ప్రదక్షిణానంతరం వేదోత్తములు ఆదిత్య శర్మ , శ్రీనివాస్ శర్మ లచే శ్రీ లక్ష్మీ అమ్మ వారి జయంతి యోగం శుభతిథి సందర్భంగా విశేష లక్ష్మీ పూజ ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి దంపతుల, ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో లక్ష్మీ అమ్మవారికి గవ్వలతో అభిషేకించి. అనంతరం శ్రీశ్రీశ్రీ రామానంద స్వామీజీ,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా భక్తులందరికీ పంపిణీ చేశారు. లక్ష్మీ గవ్వలు ప్రతి ఇంట్లో ఉండడం అష్టైశ్వర్య సిద్ధికి మూల కారణమని అలాంటి మహిమాన్విత గవ్వలు పొందడం భక్తుల అదృష్టం అని వేద పండితులు తెలిపారు. భక్తులందరికీ లక్ష్మీ అమ్మవారి గవ్వలు పొందే భాగ్యం దొరకడం చాలా అదృష్టం. స్వామి వారి పూజా సేవలలో ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. కె ఎల్ ఆర్ ఇండస్ట్రియల్ పార్క్ అసోసియేషన్ సభ్యులు శంకర్ రెడ్డి, కామేశ్వరరావు, మన్నె ఇంజనీరింగ్ కంపెనీ నుండి మన్నె ప్రగతి, సి. హెచ్ వెంకటేశ్వర రావు, అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మెన్ శిరీష కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, కందాడి అంజి రెడ్డి, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, నాయకులు అప్పంగారి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, జిహెచ్ఎంసి అడిషనల్ మున్సిపల్ కమిషనర్లు గంగన్న, సురేష్ రెడ్డి, నాగేశ్వర రావు, కాంగ్రెస్ నాయకులు మంచాల ప్రవీణ్, ఆలయ బోర్డు వైస్ చైర్మన్లు కామసాని బాల్ రెడ్డి, గరుగుల మల్లేష్, జనరల్ సెక్రెటరీ వేల్పుల శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ గాడి రాము, కార్యవర్గ కార్యదర్శిలు రామిడి రాజిరెడ్డి, కందాడి పురుషోత్తం రెడ్డి, ట్రస్టు సభ్యులు కామసాని శ్రీనివాసరెడ్డి, వరగంటి నగేష్ , కాంటేకర్ చందులాల్, పరుశురాం, దేగల సుధాకర్, చొక్క పురం శ్రీరాములు, గరుగుల బాల నరసింహ, గోక బాలస్వామి, భక్తులు, పాల్గొన్నారు.

# కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా 38వ గిరిప్రదక్షిణ...

### దేశరక్షణకు సైనికులకు గన్ను విద్యార్థులకు పెన్ను అవసరం...

### శ్రీశ్రీశ్రీ సురేష్ ఆత్మరామ్ మహారాజ్ ఉద్ఘాటన...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 3

జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టులో 38వ గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ప్రతీ పౌర్ణమి రోజున గిరిప్రదక్షిణ చేయాలనే సంకల్పంతో 2023 ఫిబ్రవరి 5న మాఘ పౌర్ణమి రోజున ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక గిరిప్రదక్షిణ పాదయాత్ర నిరాటకంగా కొనసాగుతోంది. మంగళవారం రోజున హోలీ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన 38వ గిరిప్రదక్షిణను శ్రీశ్రీశ్రీ సురేష్ ఆత్మరామ్ మహారాజ్ ఉదయం 6 గంటలకు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే సుమారు 8 వేల మంది భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారని తెలిపారు. చిరంజీవి, అనంతశక్తిశాలి అయిన ఆంజనేయ స్వామి కృప భక్తులపై ఎల్లప్పుడూ ఉండి, వారిలో ఆవహించి దేశరక్షణతో పాటు సనాతన ధర్మ పరిరక్షణ చేపించాలని కోరారు. గిరిప్రదక్షిణ మధ్యలో జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారితో సెల్ఫీ వీడియోలో మహారాజ్ మాట్లాడుతూ "సైనికుడికి గన్ను ఎంత అవసరో, విద్యార్థికి పెన్ను అంత అవసరం" అని పేర్కొన్నారు. పిల్లల్లో ధైర్యం పెరగాలని, భయం తొలగాలని, పరీక్షల్లో రాణించి తల్లిదండ్రులు గర్వపడేలా, ఉపాధ్యాయులు ప్రశంసించేలా ఎదగాలని ఆశీర్వదించారు. పాదయాత్రలో పాల్గొన్న శౌర్యతేజ అనే విద్యార్థి భగవత్ నామస్మరణ, సంకీర్తనలో అసాధారణ ప్రతిభ కనబరిచాడు. విద్యార్థులకు "పెన్ను"లో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి ఆ విద్యార్థికి పెన్ను బహూకరించి అభినందనలు తెలిపారు. ఏకాగ్రతతో చదివిన విద్యార్థులే భవిష్యత్‌లో ఆదర్శవంతమైన జాతి నిర్మాతలుగా అవతరిస్తారని మహారాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.వో.ఎస్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, టీజీయూఎస్ జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు, టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, సురేందర్, రాకేష్, వేలాది మంది భక్తులు, పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణానికి దర్జాగా మార్ట్ గేజ్ రిలీజ్

### నివాస అనుమతితో వాణిజ్య నిర్మాణం

### అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదుల వెల్లువ

### చర్యలు చేపట్టని కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్

### డివియేషన్ ఉన్న మార్టిగేజ్ రిలీజ్




కాప్రా, వార్త మిర్రర్, మార్చి 03 : కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ జి ఆర్ రెడ్డి నగర్ లో అక్రమ నిర్మాణాల పై పలువురు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. నివాస భవనానికి అనుమతి తీసుకుని వాణిజ్య భవనంగా నిర్మాణం చేపట్టిన ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాప్రా జమ్మిగడ్డ ప్రాంతంలోని జిఆర్ రెడ్డి నగర్ చౌరస్తా ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో సుమారు 200 గజాల స్థలంలో నాలుగు అంతస్తుల భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి పత్రాల ప్రకారం ఇది నివాస నిర్మాణం కాగా, గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్, ఒక ఫ్లోర్ మార్టిగేజ్‌గా చూపించారని సమాచారం. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్‌లో వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు మొదటి, రెండవ, మూడవ అంతస్తులు పూర్తిగా కమర్షియల్ వినియోగం కోసం అద్దెకు ఇచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. అంతే కాకుండా కనీస సెట్‌బ్యాక్ కూడా లేకుండా నిర్మాణం జరగడం భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదకరంగా మారవచ్చునని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలకు మార్టిగేజ్ విడుదల చేయరాదనే నిబంధన ఉన్నప్పటికీ, ఈ భవనానికి సంబంధించి మార్టిగేజ్ విడుదల చేయడం అనేక సందేహాలకు తావిస్తుంది. ఈ అంశంపై సమాచార హక్కు పరిరక్షణ సమితి కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు పర్మిషన్ ఇచ్చేటప్పుడు కఠిన నిబంధనలు విధించినప్పటికీ, అమలు విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అనుమతుల ప్రకారం నిర్మాణాలు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరిని కోరారు.ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చట్ట ప్రకారం పన్నులు విధిస్తే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని, అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.


# నిర్మాతగా సమంత



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత . తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత (%ఝుఖుఝుత్ష్త్రుఝు%). ఏ మాయ చేశావే సినిమాతో కుర్రకారులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సామ్.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆయా భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన సామ్ ఇక నుంచి తనలోని నిర్మాతను కూడా అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. సామ్ పేరుతో హెూం ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించింది. ఇదే విషయాన్ని ప్రకటిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. నా ప్రొడక్షన్ హౌస్‌ని ప్రకటించినందుకు సంతోషిస్తున్నా. సామాజిక అంశాలు, వాటి సంక్లిష్టత గురించి మాట్లాడే కథలను ఆహ్వానించే, వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాం ఇది. చిత్రనిర్మాతలు అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వవ్యాప్తమైన కథలను చెప్పడానికి ఒక వేదిక. కొత్త తరం ఆలోచనలు, భావోద్వేగాలను ప్రతిబింబించే కంటెంట్‌ను అందించడమే ఉద్దేశం. నాకు ఇష్టమైన పాటల్లో ఒకదాని నుండి ప్రేరణ పొందిన.. బ్రౌన్ గర్ల్ ఇప్పుడు పోటీలో ఉంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది సామ్. సామ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. మరోవైపు అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్‌లో కూడా నటిస్తోంది.

# 90 కాస్ట్యూమ్స్‌లో

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.



ఆ రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ సినిమాలు నెలకు ఒకటి చొప్పున విడుదలయ్యేవి. ఆమాటకొస్తే నెలకు రెండుమూడు సినిమాలు విడుదలైన దాఖలాలు కూడా ఉన్నాయి. చిరంజీవి, బాలకృష్ణ కూడా ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసేవాళ్లు. ఇప్పటి హీరోలు ఏడాదికి ఒక సినిమా చేయటమే గొప్ప. అయితే హీరో నానిని మాత్రం అందులో మినహాయించాలి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాని 'అష్టాచెమ్మా'తో హీరోగా మారి 15ఏళ్లు. ఈ పిరియడ్‌లో 30కి పైగా సినిమాల్లో హీరోగా చేసేశాడు.
అంటే రమారమి ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేశాడన్నమాట. ఈ విషయంలో నానిని ఎవరైనా అభినందించాల్సిందే. ఈ స్పీడ్‌ని నేటికీ నాని కొనసాగిస్తూనేవున్నాడు. ఉదాహరణకు నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ మధ్యే విడుదలైంది. ఆ సినిమా వేడి చల్లారకముందే తను నటిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా కూడా విడుదలకు రెడీ అయ్యిందని సమాచారం. వచ్చే నెలలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. నానితో 'అంటే సుందరానికి' లాంటి ఫీల్‌గుడ్ మూవీని తీసిన వివేక్ ఆత్రేయ దర్శకుడు కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బెజాయ్ సంగీత దర్శకుడు. ఏదేమైనా.. సినిమాలు వేగంగా చేస్తూ, ఎంతోమంది సినీ కార్మికులకు పని కల్పిస్తున్న నానీని నిజంగా మెచ్చుకోవాల్సిందే.



# వచ్చే నెలలో కొత్త హంగామా




# సలార్ రన్‌టైం ఎంతో తెలుసా..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా సలార్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. కాగా సలార్ రన్‌టైంకు సంబంధించిన వార్త ఇప్పుడు ఫిలింనగనర్ సర్కిల్ లో హల్ చల్ చేస్తోంది. సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సలార్ కి సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా కావడం, లెంగ్తీ రన్ టైం ఉండటం.. సినిమాపై హైప్ మరింత క్రియేట్ చేస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించిన రవి బస్రూర్ ఈ సినిమాకు పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్విరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్విరాజ్ సుకుమారన్ హెూం బ్యానర్ పృథ్విరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేయనుండగా.. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుంది. అనిల్ తడని నార్తిండియాలో ఈ సినిమాను విడుదల చేయనుండగా.. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తుంది.